జనాభా

ప్రపంచంలో జనాభాలో భారత్‌ది రెండోస్థానం. ఇక్కడ 100 కోట్ల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. అంతేకా కుండా ప్రపంచ జనాభాలో 16 శాతం వాటా కలిగి ఉంది. కానీ భౌగోళిక విస్తీర్ణంలో భారతదేశ వాటా 2.1 శాతం మాత్రమే. జనసాంద్రత పరంగా చూస్తే భారత్.. ప్రపం చంలో అత్యధిక జనసాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఒకటిగా నిలుస్తోంది. 2001 జనాభా లెక్కల ప్రకారం భారత జనసాం ద్రత 324 (1 చ.కి.మీ. కు).

భారతదేశంలో జనాభా విస్తరణ ఒకేవిధంగా లేదు. నైసర్గిక స్వరూ పం, శీతోష్ణస్థితి, సహజఉద్భిజ్జ సంపద, మృత్తికలు, రవాణా సౌక ర్యాలు వంటి అనేక అంశాలు జనాభా విస్తరణను ప్రభావితం చేస్తున్నాయి. స్థూలంగా పరిశీలిస్తే.. వ్యవసాయాభివృద్ధికి అనుకూ లంగా ఉన్న ప్రాంతాల్లోనే జనాభా ఎక్కువగా కేంద్రీకృతమైంది. స్వాతంత్ర్యానంతరం చోటు చేసుకున్న పారిశ్రామికాభివృద్ధి కూడా జనాభా విస్తరణను కొంత మేరకు ప్రభావితం చేసింది.

జనసాంద్రత విస్తరణ:

జనసాంద్రత విషయానికొస్తే.. మైదానాలు, హరివాణాలు, లోయ ప్రాంతాల్లో జనసాంద్రత అధికంగా కేంద్రీకృతమైంది. ఉదాహరణకు గంగా-సింధు మైదాన ప్రాంతాలు, తీరమైదానాల్లో జనసాంద్రత (1చ.కి.మీ. కు) 500 పైగా ఉంటే.. నిట్ర వాలులు కలిగిన ఎత్తైన కొండలు, పర్వతాలతో కూడిన ఈశాన్య రాష్ట్రాలలో జనసాంద్రత అత్యల్పంగా ఉంది. హిమాలయ పర్వతాలతో కూడిన జమ్మూ - కాశ్మీర్‌లోని కాశ్మీర్ లోయలో కూడా జనసాంద్రత అధికంగా ఉంది. పశ్చిమ రాజస్థాన్ మైదాన ప్రాంతమైనప్పటికీ.. జనసాంద్రత తక్కు వగా ఉంది. ఇసుక దిబ్బలతో కూడి వ్యవసాయానికి అనుకూలమైన భూములు లేకపోవడం ఇందుకు కారణంగా పేర్కొనవచ్చు.

జమ్మూ-కాశ్మీర్‌లోని లడఖ్ ప్రాంతం అనుకూలమైన నైసర్గిక స్వరూపాన్ని కలిగి ఉన్నప్పటికీ.. నీరు గడ్డకట్టే విధంగా ఉండే ఇక్కడి శీతోష్ణస్థితి కారణంగా జనసాంద్రత తక్కువగా ఉంది. మధ్య భారత దేశం, అండమాన్ నికోబార్ దీవుల్లో ప్రవేశ సౌలభ్యత లేని దట్టమైన అడవుల కారణంగా జనసాంద్రత తక్కువగా కనిపిస్తోంది.

దక్కన్ పీఠభూమిలో జనాభా ప్రధానంగా వ్యవసాయానికి అను కూలంగా ఉన్న కృష్ణా, గోదావరి, కావేరి, పెన్నా వంటి నదీ పరివాహ ప్రాంతాల్లోనే కేంద్రీకృతమైంది. సారవంతంకాని ఎర్ర ఇసుక నేలలతో కూడిన ప్రాంతాలు, అల్ప వర్షపాతం నమోదయ్యే వర్షాచ్ఛాయ ప్రదే శాల్లో సాపేక్షంగా జనసాంద్రత అత్యల్పంగా ఉంటుంది. చారిత్రకంగా చూసిన ప్రాచీన నాగరికత విలసిల్లిన గంగా-సింధులోయ ప్రాంతాల్లో అనాదిగా జనసాంద్రత అధికంగా నమోదవుతోంది.



జనాభా విస్తరణ-మార్పులు:

స్వాతంత్ర్యానంతరం జనాభా విస్తరణలో చోటుచేసుకున్న మార్పు లను స్పష్టంగా గమనించవచ్చు. నదులపై ఆనకట్టలు కట్టి, కాలువలు తవ్వి, సేద్యపు నీటి వసతిని అభివృద్ధి పరచిన ప్రాంతాల్లో జన సాంద్రత పెరిగింది. ఉదాహరణకు ఛత్తీస్‌గఢ్, ఒరిస్సాలలోని మహా నది లోయ ప్రాంతాల్లో హీరాకుడ్ రిజర్వాయర్ నిర్మాణం తర్వాత జనసాంద్రత పెరిగింది. స్వాతంత్ర్యానంతరం జనాభా విస్ఫోటనం సంభవించటంతో వ్యవసాయ భూమిపై ఒత్తిడి పెరిగింది. దీంతో ప్రజలు క్రమంగా నదీలోయలు, మైదానాలను వీడి సమీప ప్రాంతా ల్లోని అడవులను నరికి సాగుచేయటం ప్రారంభించారు. ఉదాహ రణకు ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో తెరాయి మండలంలోని అడవులను నరికివేసి వ్యవసాయం చేయటం మొదలు పెట్టారు. ఈ విధంగా గంగా మైదానం నుంచి జనాభా క్రమంగా శివాలిక్ కొండల పాదాల వద్ద ఉన్న తెరాయి మండలంలోకి విస్తరించటం ప్రారంభమైంది. దీని వల్ల పర్యావరణానికి తీవ్ర ముప్పు పొంచిఉంది.

స్వాతంత్ర్యానంతరం మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడుల్లో విస్తా రంగా చోటుచేసుకున్న పారిశ్రామికాభివృద్ధి కారణంగా జనాభా విస్తరణ క్రమపద్ధతిలో జరిగింది. ఉదాహరణకు గుజరాత్, సౌరాష్ట్ర, కచ్ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి వల్ల జనసాంద్రత పెరిగింది. కానీ పారిశ్రామికాభివృద్ధి కారణంగా మెట్రోపాలిటన్ నగరాల్లో జనాభా విశేషంగా కేంద్రీకృతమవటం పలు కొత్త సమస్యలకు దారి తీసింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి మెట్రోపాలిటన్ నగరాలకు పెరుగుతున్న వలసల కారణంగా నగరాల్లో మురికివాడల సమస్య ఏర్పడింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య జనసాంద్ర తలో వ్యత్యాసం పెరిగింది. అంతేకాకుండా గనుల తవ్వకం కూడా కొంతమేర జనాభా విస్తరణను ప్రభావితం చేసింది. ఉదాహరణకు తూర్పు కనుమలకు చెందిన ఒరిస్సా, చోటానాగ్‌పూర్ పీఠభూమి ప్రాంతాల్లో గనుల తవ్వకం పెద్ద ఎత్తున ప్రారంభమవటంతో.. ఆయా ప్రాంతాల్లో కొంత మేరకు జనాభా కేంద్రీకరణ చోటుచేసుకుంది.

అధిక జనాభారేటు:

భారత్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటి అధిక జనాభా రేటు. దేశంలో 1921లో చివరిసారిగా రుణాత్మక జనాభా పెరుగుదల రేటు నమోదైంది. 1921 తర్వాత అది ఎప్పుడూ ధనాత్మకంగానే ఉంది. 1971 నాటికి దశాబ్దపు పెరుగుదల రేటు గరిష్టంగా 24.8 శాతానికి చేరుకుంది. తర్వాత జనాభా పెరుగుదల రేటు క్షీణించటం ప్రారంభమైనప్పటికీ.. ఆ రేటు ఆశించిన స్థాయిలో లేదు. 1991-2001లో జనాభా పెరుగుదల రేటు 21.54 శాతంగా నమోదయింది. స్వాతంత్ర్యానంతరం మరణాలు రేటు తగ్గినంత స్థాయిలో జననాల రేటు తగ్గకపోవటమే దీనికి ప్రధాన కారణం. సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా ఏర్పడిన అవరోధాల కారణంగా జననాలరేటును ఆశించిన స్థాయిలో నియంత్రించలేకపోయాం.

నమూనా ప్రశ్నలు

1. జన సాంద్రత సాపేక్షంగా తక్కువగా ఉన్న ప్రాంతాన్ని గుర్తించండి?
   ఎ) సాబర్‌కాంతా బి) తెరాయి
   సి) కావేరి లోయ డి) కృష్ణా-తుంగభద్ర డోబ్
2. భారతదేశ జనాభాలో ఉత్తరప్రదేశ్ వాటా సుమారు ఎంత శాతం?
   ఎ) 10 బి) 12 సి) 14 డి) 16
3. భారతదేశ జనాభాలో ఆంధ్రప్రదేశ్ వాటా సుమారు ఎంత శాతం?
   ఎ) 6 బి) 7.4 సి) 7.4 డి) 8
4. జనాభా పరంగా కింది రాష్ట్రాలను అవరోహణ క్రమంలో అమర్చండి?
   1. బీహార్ 2. మహారాష్ట్ర
   3. పశ్చిబెంగాల్ 4. ఉత్తరప్రదేశ్
   5. ఆంధ్రప్రదేశ్
   ఎ) 4,1,2,3,5 బి) 4,2,1,3,5
   సి) 4,3,2,1,5 డి) 3,4,2,5,1
5. అధిక జనాభా ఉన్న మొదటి ఐదు రాష్ట్రాలు కలిపి మొత్తం దేశ జనాభాలో ఎంత శాతం వాటాను ఆక్రమిస్తున్నాయి?
   ఎ) 30 బి) 40 సి) 50 డి) 60
6. దేశంలో వ్యవసాయ జనసాంద్రత చ.కి.మీ.కు సుమారుగా ఎంత?
   ఎ) 320 బి) 350 సి) 600 డి) 670
7. కింది రాష్ట్రాలను వాటి జనసాంద్రత ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి
   1. పశ్చిమబెంగాల్ 2. కేరళ
   3. బీహార్ 4. ఉత్తరప్రదేశ్
   ఎ) 1,3,2,4 బి) 1,3,4,2
   సి) 2,1,3,4 డి) 1,4,3,2
8. కేంద్రపాలిత ప్రాంతాల్లో అత్యల్ప జనసాంద్రత గల ప్రాంతం?
   ఎ) డయ్యూడామన్ బి) దాద్రానగర్ హవేలీ
   సి) అండమాన్ నికోబార్ డి) పుదుచ్చేరి
9. ఈశాన్య భారతదేశంలో అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం?
   ఎ) అసోం బి) త్రిపుర
   సి) నాగాలాండ్ డి) మణిపూర్
10. దక్షిణ భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం?
    ఎ) తమిళనాడు బి) కర్ణాటక
    సి) ఆంధ్రప్రదేశ్ డి) కేరళ
11. గంగా సింధు బ్రహ్మపుత్ర మైదానంలో అత్యధిక జనసాంద్రతలు ఎక్కడ కేంద్రీకృతమై ఉన్నాయి?
    ఎ) సట్లెజ్-యమునా మైదానం
    బి) ఎగువ గంగా మైదానం
    సి) దిగువ గంగా మైదానం
    డి) ఎగువ బ్రహ్మ మైదానం
12. అరుణాచల్‌ప్రదేశ్‌లో అత్యల్ప జనసాంద్రతకు కారణం?
    ఎ) అతిశీతల వాతావరణం
    బి) రవాణా సౌకర్యాలు లేకపోవడం
    సి) దట్టమైన అడవులతో కప్పి ఉండటం
    డి) పూర్తిగా హిమాలయ పర్వతాలతో కూడి ఉండటం
13. లడఖ్‌లో అత్యల్ప జనసాంద్రతకు కారణం?
    ఎ) అనుకూలం కాని నైసర్గిక స్వరూపం
    బి) అతిశీతల వాతావరణం
    సి) నీటి వసతి లేకపోవడం
    డి) దట్టమైన అడవులు
14. పశ్చిమ భారతదేశంలో జనసాంద్రత చాలా తక్కువ ఉన్న ప్రాంతం?
    ఎ) విదర్భ బి) మరట్వాడ
    సి) సౌరాష్ట్ర డి) రాన్ ఆఫ్ కచ్
15. భారతదేశంలో ఏ సంవత్సరాన్ని గొప్ప విభాజక సంవత్సరంగా భావిస్తారు?
    ఎ) 1901 బి) 1921 సి) 1931 డి) 1941
16. భారతదేశం ఏ సంవత్సరంలో జనాభా పరివర్తన నమూనా రెండో దశలోకి ప్రవేశించిందని పేర్కొనవచ్చు?
    ఎ) 1921 బి) 1931 సి) 1941 డి) 1951
17. 2001 జనాభా లెక్కల ప్రకారం భారత దేశంలో ప్రతి వెయ్యి మంది జనాభాకు సహజ వృద్ధి రేటు సుమారు ఎంత?
    ఎ) 17 బి) 18 సి) 19 డి) 20
18. కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి?
    1) భారతదేశ జనాభా పెరుగుదల రేటు ప్రపంచ సగటు జనాభా పెరుగుదల రేటుకంటే తక్కువ
    2) భారతదేశ జనసాంద్రత చైనా జనసాంద్రత కంటే తక్కువ
    3) ప్రస్తుతం దేశంలో మరణాల రేటు సుమారుగా 10 కంటే తక్కువ
    ఎ) 1, 2 బి) 2, 3
    సి) 3 మాత్రమే డి) పైవేవీకావు

19.కింది దేశాల్లో భారతదేశం కంటే ఎక్కువ జనసాంద్రతలు ఉన్న దేశాలు?

1) బంగ్లాదేశ్ 2) జపాన్

3) నెదర్లాండ్ 4) పాకిస్థాన్

ఎ) 1, 2, 3 బి) 1, 4

సి) 1 మాత్రమే డి) పైవేవీకావు

20.దక్షిణ భారతదేశంలో అత్యధిక జనాభా పెరుగుదల నమోదవుతున్న ప్రాంతం?

ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్

సి) పుదుచ్చేరి డి) కర్ణాటక

21.1991–2001లో ఏ రాష్ట్రంలో జనాభా పెరుగుదల క్షీణత అత్యధికంగా ఉంది?

ఎ) కేరళ బి) ఆంధ్రప్రదేశ్

సి) తమిళనాడు డి) పంజాబ్

సమాధానాలు

1	బి	2	డి	3	బి	4	బి
5	సి	6	డి	7	ఎ	8	సి
9	ఎ	10	బి	11	సి	12	డి
13	ఎ	14	డి	15	బి	16	ఎ
17	ఎ	18	సి	19	ఎ	20	డి
21	బి						

జనాభా

ప్రపంచంలో కేవలం 2.4 శాతం భౌగోళిక విస్తీర్ణమున్న భారత దేశం... ప్రపంచ జనాభాలో 16.7 శాతం వాటాను కలిగి ఉంది. 2001 జనాభా లెక్కల ప్రకారం.. భారత జనాభా 1027 మిలియన్లు. జనాభాలో ప్రపంచంలోనే భారత్ రెండో అతిపెద్ద దేశం. 1921 వరకూ దేశ జనాభా అంతంతమాత్రం పెరుగుదలతో దాదాపు స్థిరంగానే కొనసాగింది. 1951 తర్వాత భారత జనాభా గణనీయంగా పెరిగింది!!

1951 తర్వాత భారతదేశంలో జనాభా విస్ఫోటనం సంభవించిందని చెప్పవచ్చు. 1961-71లో గరిష్ట స్థాయికి చేరిన దశాబ్ద జనాభా పెరుగుదల రేటు... ఆ తర్వాత కొంత తగ్గు ముఖం పట్టింది. అయితే, ఇప్పటికీ భారతదేశం జనాభా విస్ఫోటన దశలోనే ఉందని చెప్పవచ్చు. నిపుణుల అంచనా ప్రకారం.. భారతదేశం 0.5-0.6 శాతం వార్షిక జనాభా పెరుగుదల రేటుతో.. 2045 సంవత్సరానికల్లా స్థిరత్వాన్ని సాధించే అవకాశముంది. అధిక జనాభా పెరుగుదల రేటు... భారత దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధికి ప్రధాన ప్రతిబంధకంగా మారింది.

జనసాంద్రత:

వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో జనాభా ప్రధానంగా కేంద్రీకృతమై ఉంది. గంగా-సింధూ-బ్రహ్మపుత్ర మైదానాలు, తీర మైదానాలు, డెల్టాలు, నదీ లోయ ప్రాంతాల్లో జనసాంద్రత అత్యధికంగా ఉంది. పర్వతమయమైన ఈశాన్య భారతదేశం, పశ్చిమ హిమాలయాలు, పశ్చిమ తూర్పు కనుమల ప్రాంతాలు, పశ్చిమ రాజస్థాన్ లోని థార్ ఎడారి, మధ్య తూర్పు భారతదేశంలోని దట్టమైన అరణ్య ప్రాంతాలలో జనసాంద్రత అత్యల్పంగా ఉంది. రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే... పశ్చిమ బెంగాల్ (904), బీహార్ (880), కేరళ (819), ఉత్తరప్రదేశ్ (689)లలో జనసాంద్రతలు అత్యల్పం. దేశ జనాభాలో.. 75 శాతం కేవలం 10 పెద్ద రాష్ట్రాల్లోనే ఉంది.

తగ్గిన శిశు మరణాలు:

1991-2001 దశాబ్దంలో.. జనాభా పెరుగుదల రేటు 21.34 శాతంగా నమోదైంది. ఇది 1.93 శాతం వార్షిక పెరుగుదల రేటుకు సమానం. 1961-71 దశాబ్దంలో.. ఇది గరిష్టంగా 24.8 శాతంగా ఉంది. 1951-71 మధ్యకాలంలో.. టీకాల ద్వారా ప్రాణాంతక వ్యాధులను, అంటు వ్యాధులను నియంత్రించ డంతో మరణాల రేటు తగ్గుముఖం పట్టింది. దాంతో జనాభా పెరుగుదల రేటు అధికమైంది. 1971 తర్వాత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు, ప్రజారోగ్య సౌకర్యాల అభివృద్ధి ద్వారా శిశు మరణాల రేటు తగ్గడం తదితర కారణాలతో... మరణాల రేటు కంటే.. జననాల రేటు వేగంగా క్షీణించటంతో.. జనాభా పెరుగుదల రేటు తగ్గుముఖం పట్టింది.

దక్షిణాది రాష్ట్రాలయిన కేరళ, తమిళనాడు,ఆంధ్రప్రదేశ్‌లతో పాటు గోవా, ఒరిస్సాలలో జనాభా పెరుగుదల రేటు కనిష్టంగా ఉంది. ఈ మూడు దక్షిణాది రాష్ట్రాలు... తమ జనాభాలను స్థిరీకరించుకున్నాయి. అధిక జనాభా కలిగిన బీహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో... దేశ సగటు కంటే జనాభా పెరుగుదల రేటు అధికంగా ఉంది. దాంతో దేశ జనాభా పెరుగుదల రేటు కూడా అధికంగా నమోదవుతోంది.

స్త్రీ, పురుష నిష్పత్తి:

భారతదేశంలో పురుషులతో పోలిస్తే... మహిళల సంఖ్య తక్కువగా ఉంది. స్త్రీ, పురుష నిష్పత్తి.. సమాజంలో మహిళల సామాజిక స్థాయిని సూచిస్తుంది. స్త్రీ శిశువుల భ్రూణ హత్యలు, సతీసహగమనం వంటి దురాచారాలు; ఆడ శిశువులు, బాలికలు, స్త్రీల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం... తదితర కారణాల వల్ల పురుషులతో పోలిస్తే... మహిళల్లో మరణాల రేటు అధికంగా ఉండి... దేశంలో అల్ప లింగ నిష్పత్తులకు దారి తీశాయి. 20వ శతాబ్దంలో... 1951, 1981, 2001లలో తప్ప, మిగతా అన్ని జనాభా లెక్కల్లోనూ.. లింగ నిష్పత్తుల క్షీణత నమోదయింది. ప్రాంతాల వారీగా పరిశీలిస్తే.. వాయువ్య భారతదేశంలో లింగ నిష్పత్తులు కనిష్టంగా (850) ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో గరిష్టంగా ఉన్నాయి. 1991-2001లో జాతీయస్థాయిలో... లింగ నిష్పత్తి 927 నుంచి 933కు పెరిగింది. కానీ ఇదే కాలంలో... పంజాబ్, హర్యానా, ఢిల్లీలలో మాత్రం లింగ నిష్పత్తులు తగ్గాయి. దేశంలో అత్యధిక లింగ నిష్పత్తి కేరళలో నమోదయింది. లింగ నిష్పత్తులలో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ... 1991-2001లో దేశ వ్యాప్తంగా బాలల లింగ నిష్పత్తులు క్షీణించడం ఆందోళన కలిగించే విషయం.

విస్తృత మానవ వనరులు:

దేశ జనాభాను పరిశీలిస్తే... 57 శాతం జనాభా.. 15 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉంది. ఇది పనిచేసే ఉత్పాదక జనాభా. ఇది దేశంలో విస్తృతమైన మానవ వనరులను సూచిస్తుంది. 0-14 సంవత్సరాల మధ్య వయసులో... సుమారు 35 శాతం జనాభా ఉంది. 60 సంవత్సరాలు దాటిన జనాభా 7.5 శాతం మాత్రమే. ఇది అల్ప ఆయుర్దాయాన్ని సూచిస్తుంది. పిల్లలు,యువకుల జనాభా అధికంగా ఉండటం వల్ల జనాభా నియంత్రణ కష్టమైపోతుంది. అందువల్ల జనాభా విధానాన్ని పటిష్టంగానే అమలు చేస్తున్నప్పటికీ... 2045 నాటికి ముందే దేశ జనాభా స్థిరత్వాన్ని సాధించే అవకాశాలు కన్పించటం లేదు.

2001 జనాభా లెక్కల ప్రకారం... దేశ జనాభాలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనుల వాటా... వరుసగా 80.5%, 13.4%, 2.3%, 1.9%, 0.8%, 0.4%. 1991-2001 మధ్య కాలంలో... మతాల వారీగా జనాభా పెరుగుదల రేట్లను పరిశీలిస్తే... ముస్లింలలో గరిష్టంగా (36 శాతం), సిక్కులలో కనిష్టం(18.2 శాతం)గా నమోదయింది. క్రైస్తవులలో స్త్రీ, పురుష లింగ నిష్పత్తి గరిష్టంగా 1009. కాగా, ఇది సిక్కులలో కనిష్టంగా 893గా ఉంది.

ముఖ్యమైన ప్రశ్నలు.. జవాబులు

- మొత్తం జనాభాలో ముస్లింల వాటా అత్యధికంగా గల రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం ఏది?
  జవాబు: లక్షదీవులు (95%)
- క్రైస్తవుల వాటా ఏ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో అత్యధికంగా ఉంది?
  జవాబు: నాగాలాండ్ (90%)
- ఏ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం జనాభాలో హిందు వుల శాతం అత్యల్పం?
  జవాబు: మిజోరాం (3.6%)
- 1991–2001లో గరిష్ట జనాభా పెరుగుదల రేటు నమోదు చేసుకున్న రాష్ట్రం?
  జవాబు: నాగాలాండ్ (64%)
- 1991–2001 దశాబ్దంలో అత్యధిక దశాబ్దపు పెరుగుదల రేటు క్షీణతను నమోదు చేసుకున్న రాష్ట్రం?
  జవాబు: ఆంధ్రప్రదేశ్ (10.33%)
- 2001 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అత్యల్ప అక్షరా స్యతా శాతం నమోదు చేసుకున్న రాష్ట్రం?
  జవాబు: బీహార్ (47.53%)
- అత్యధిక జనసాంద్రత కలిగిన రాష్ట్రం? (ఢిల్లీ మినహా)
  జవాబు: పశ్చిమబెంగాల్
- భారతదేశ జనాభాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటా ఎంత శాతం?
  జవాబు: 7.37 %
- 1991–2001లో భారతదేశంలో ఏ రకమైన లింగ నిష్పత్తులు తగ్గాయి?
  జవాబు: బాలల లింగ నిష్పత్తులు
- జాతీయ జనాభా విధానం (2000) ప్రకారం... దేశ జనాభాను ఎప్పటికల్లా స్థిరీకరించాలని దీర్ఘకాలిక లక్ష్యంగా నిర్ణయించారు?
  జవాబు: 2045

పోటీ పరీక్షల్లో ప్రధాన అంశం జనాభా. ఈ అంశాన్ని అధ్యయనం చేసేటప్పుడు విద్యార్థులు కేవలం జనాభా లెక్కలకు సంబంధించిన సమాచారం మీదే దృష్టి కేంద్రీకరిస్తే సరిపోదు. ఇటీవల కాలంలో ఏపీపీ ఎస్సీ తాను నిర్వహించే పరీక్షల్లో ప్రశ్నల స్థాయిని పెంచే క్రమంలో యూపీఎస్సీ ప్రమాణాలను అందుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు జనాభాకు సంబంధించి వివిధ కోణాల్లో విశ్లేషణ సాగిస్తూ ప్రిపేరవ్వాలి.

జనాభా విస్తరణను పరిశీలించేటపుడు.. కేవలం రాష్ట్రాల వారీగా జన సాంద్రతల వివరాలే కాకుండా.. నైసర్గిక విభాగాల పరంగా జనాభా విస్తరణను ప్రభావితం చేసే అంశాలను క్షుణ్నంగా అధ్యయనం చేయాలి. జనాభా లెక్కల ప్రకారం అత్యధిక, అత్యల్ప జనాభా, జన సాంద్రత, అక్షరాస్యత శాతం, లింగ నిష్పత్తికి సంబంధించిన సమాచారాన్ని గుర్తుపెట్టుకోవడంతోనే ప్రిపరేషన్ పూర్తవదు. స్వాతంత్ర్యం తర్వాత జనాభా విధానం వివిధ దశల్లో ఏ రకంగా మారుతోందో విశ్లేషించాలి.ఇటీవల ప్రకటించిన జాతీయ జనాభా విధానంలో ముఖ్యాంశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలి. జనాభా సమస్యలను అధ్యయనం చేసే సందర్భంలో, అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న (భారత్ వంటి) దేశాల్లో తేడాను స్పష్టంగా గమనించాలి. ప్రధానంగా దృష్టి సారించాల్సిన అంశాలు.

- జనసాంద్రత, జనాభా పెరుగుదల రేటు, లింగ నిష్పత్తులు
- అక్షరాస్యతకు సంబంధించిన వివరాలు
- జనాభా విస్తరణ, జనాభా కేంద్రీకరణ–ప్రభావితం చేసే అంశాలు
- జానాభా విధానం–లాభాలు, నష్టాలు
- జనాభా సమస్యలు
- ఆదిమతెగలు–భాషలు
- వలసల రీతులు–ప్రభావితం చేసే అంశాలు

నమూనా ప్రశ్నలు

1) దేశంలో ఏ సంవత్సరాన్ని మహా విభాజక సంవత్సరంగా పరిగణిస్తారు?
ఎ) 1901 బి) 1911 సి) 1921 డి) 1931

2) జనాభా పరివర్తన నమూనాను ప్రతిపాదించింది?
ఎ) మాల్థస్ బి) వెబర్
సి) రావన్‌స్టీన్ డి) థామ్సన్– నాటేస్టీన్

3) దేశంలో జనసాంద్రతను ప్రభావితం చేస్తున్న ముఖ్య అంశం?
ఎ) శీతోష్ణస్థితి బి) నేలలో సారం
సి) సాగునీటి లభ్యత డి) ఖనిజ సంపద

4) హిమాలయ పర్వత ప్రాంతాల్లో జనాభా ఎక్కడ కేంద్రీకృతమైంది?
ఎ) తిన్నని వాలులు బి) లోయలు
సి) నీట్రవాలు డి) పర్వతశిఖరాలు

5) 1991–2001 దశాబ్దంలో జనాభా పెరుగుదల రేటులో అత్యధిక క్షీణత ఏ రాష్ట్రంలో నమోదైంది?
ఎ) కేరళ బి) ఆంధ్రప్రదేశ్
సి) కర్ణాటక డి) తమిళనాడు

6) దేశంలో మొదట ఏ జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమం ప్రారంభమైంది?
ఎ)ఎర్నాకుళం బి) కొట్టాయం
సి) పలక్కాడు డి) మదురై

7) దేశంలో ప్రస్తుతం జనాభా పరివర్తన నమూనా ఏదశలో ఉంది?
ఎ) మొదటి బి) రెండో సి) మూడో డి) నాలుగో

8) 2000 సంవత్సరంలో ప్రవేశపెట్టిన జాతీయ జనాభా విధానం ప్రకారం దేశ జనాభాను ఎప్పటి వరకు స్థిరీకరించవచ్చు?
ఎ) 2045 బి) 2025 సి) 2020 డి) 2015

9) జనాభా విధానాన్ని సమీక్షించటానికి ప్రభుత్వం ఇటీవల నియమించిన కమిటీ?
ఎ) నరసింహం కమిటీ బి) అమర్త్య సేన్ కమిటీ
సి) ముఖర్జీ కమిటీ డి) స్వామినాథన్ కమిటీ

10) 2001 జనాభా లెక్కల ప్రకారం ఈశాన్య భారతదేశంలో ఏ రాష్ట్రంలో అత్యధిక అక్షరాస్యత శాతం నమోదైంది?
ఎ) అసోం బి) మిజోరం
సి) నాగాలాండ్ డి) మణిపూర్

11) దక్షిణ భారతదేశంలో 2001 జనాభాలెక్కల ప్రకారం ఏ రాష్ట్రంలో అత్యల్ప అక్షరాస్యత శాతం నమోదైంది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) కేరళ

12) 1991–2001 దశాబ్దంలో అధిక జనాభా పెరుగుదల రేటును నమోదు చేసుకున్న రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) రాజస్థాన్
సి) బీహార్ డి) నాగాలాండ్

13) దేశంలో అధిక జనసాంద్రత గల ప్రాంతం?
ఎ) మలబార్ తీరమైదానం
బి) గంగ–యమునా డోబ్
సి) సట్లెజ్–యమునా మైదానం
డి) కృష్ణా–తుంగభద్ర డోబ్

14) దేశంలో ఏ రాష్ట్ర జనాభాలో క్రైస్తవులు జనాభా శాతం అధికం?
ఎ) మేఘాలయ బి) మిజోరం
సి) గోవా డి) నాగాలాండ్

15) కింద సూచించిన ఏ ప్రాంతంలో బౌద్ధులు అధికంగా ఉన్నారు?
ఎ) కథియావాడ్ బి) విదర్భ
సి) మరాట్వాడ డి) నర్మద లోయ

16) దేశంలో ఏ రాష్ట్ర జనాభాలో హిందువుల జనాభా శాతం అత్యల్పం?

ఎ) మిజోరం బి) నాగాలాండ్

సి) జమ్మూ-కాశ్మీర్ డి) పంజాబ్

17) కింది వాటిలో ఇండో-ఆర్యన్ భాషా కుటుంబానికి చెందని భాష?

ఎ)నేపాలి బి) గోర్కాలి సి) లడాఖీ డి) ఉర్దూ

18) కింది వాటిలో ద్రావిడ కుటుంబానికి చెందిన భాష?

ఎ) గారో బి) సంథాలి

సి) నికోబారీ డి) గోండీ

19) దేశంలో జనాభా పరంగా ప్రథమ స్థానంలో ఉన్న ఆదిమ తెగ?

ఎ) గోండులు బి) భిల్లులు

సి) సంథాల్ డి) నాగా

20) భారత సంతతికి చెందిన ప్రజలు కింద సూచించిన ఏ ప్రాంతంలో అధిక సంఖ్యలో నివసిస్తున్నారు?

ఎ) ఫిలిప్పైన్స్ బి) ఇండోనేషియా

సి) ఫిజీ డి) థాయ్‌లాండ్

21) నికోబారీ భాష ఏ భాషా కుటుంబానికి చెందింది?

ఎ)ఇండో-ఆర్యన్ బి)ద్రావిడ

సి)సైనో-టిబెట్(కిరాత) డి) ఆస్ట్రిక్ (నిషధ)

22) దేశంలోని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రజలు వలస వెళ్లటానికి ప్రధాన కారణం?

ఎ) ఆర్థిక అంశాలు బి) సాంస్కృతిక అంశాలు

సి) భద్రత అంశాలు డి) రాజకీయ అంశాలు

23) ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతంలో సవర తెగ ప్రజలు నివసిస్తున్నారు?

ఎ) దక్షిణ కోస్తా బి) ఉత్తర కోస్తా

సి) ఉత్తర తెలంగాణ డి) దక్షిణ తెలంగాణ

24) కింద సూచించిన ఆదిమతెగ అండమాన్ నికోబార్ దీవుల్లో లేదు?

ఎ) జారవ బి) సెంటినెలస్

సి) ఓంజే డి) హో

25) జతపరచండి

a) అపటాని	1) తమిళనాడు
b) తోడ	2) అరుణాచల్ ప్రదేశ్
c) గద్డి	3) దాద్రానగర్‌హవేలి
d) వర్లి	4) హిమాచల్ ప్రదేశ్

	a	b	c	d
ఎ)	1	2	4	3
బి)	2	1	3	4
సి)	2	1	4	3
డి)	1	2	3	4

26) 2001 జనాభా లెక్కల ప్రకారం స్త్రీ, పురుషుల అక్షరాస్యత శాతంలో వ్యత్యాసం సుమారుగా..?

ఎ) 11 బి) 21 సి) 31 డి) 35

27) 2001 జనాభా లెక్కల ప్రకారం కింద సూచించిన ఏ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల జనాభా లేదు?

ఎ) నాగాలాండ్ బి) త్రిపుర

సి) పంజాబ్ డి) ఒరిస్సా

28) దేశ జనాభాలో షెడ్యూల్డ్ తెగల జనాభా శాతం (సుమారుగా)..?

ఎ) 6.2 బి) 7.2 సి) 8.2 డి) 9.2

29) దేశంలో అత్యధికంగా షెడ్యూల్డ్ తెగల జనాభా ఉన్న రాష్ట్రం?

ఎ) మధ్యప్రదేశ్ బి) ఛత్తీస్‌గఢ్

సి) మిజోరం డి) జార్ఖండ్

30) దేశంలో ఏ జిల్లాలో 0-6 ఏళ్ల వయసు గల బాలబాలికల లింగ నిష్పత్తి అత్యల్పంగా ఉంది?

ఎ) అప్పర్ సియాంగ్ బి) బస్తర్

సి) పాటియాలా డి) ఫతేగఢ్‌సాహిబ్

31) దేశంలో 1991-2001 దశాబ్దంలో సగటు లింగ నిష్పత్తి (1981-91తో పోల్చితే)..?

ఎ) తగ్గింది బి) పెరిగింది

సి) మార్పులేదు డి) చెప్పలేం

32) 2001 మానాభివృద్ధి నివేదిక ప్రకారం దేశంలో మానాభివృద్ధి సూచికలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం ?

ఎ) పంజాబ్ బి) తమిళనాడు

సి) కేరళ డి) హర్యానా

33) ఇటీవల ఏర్పాటు చేసిన జాతీయ జనాభా కమిషన్ అధ్యక్షుడు?

ఎ) ప్రధాన మంత్రి

బి) కేంద్ర కుటుంబ సంక్షేమ మంత్రి

సి) కేంద్ర మానవ వనరుల మంత్రి

డి) ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు

34) దేశంలోని ఏ ప్రాంత ప్రజల్లో వెడల్పు శిరస్సు గల బ్రాచీసెఫాలిక్ మానవ జాతి లక్షణాలు కనిపిస్తాయి?

ఎ) కొంకణ్ తీరం బి) తూర్పు గంగా మైదానం

సి) బ్రహ్మపుత్ర మైదానం డి) ఒరిస్సా

35) మంగోలాయిడ్ మానవ తెగ లక్షణాలు గల ప్రజలు కింద సూచించిన ఏ ప్రాంతంలో నివసిస్తున్నారు?

ఎ) పంజాబ్

బి) అండమాన్-నికోబార్

సి) రాజస్థాన్

డి) లడఖ్

సమాధానాలు

1 సి	2 డి	3 సి	4 బి
5 బి	6 ఎ	7 బి	8 ఎ
9 డి	10 బి	11 ఎ	12 డి
13 ఎ	14 డి	15 బి	16 ఎ
17 సి	18 డి	19 ఎ	20 సి
21 డి	22 ఎ	23 బి	24 డి
25 సి	26 బి	27 ఎ	28 సి
29 ఎ	30 డి	31 బి	32 సి
33 ఎ	34 ఎ	35 డి	